TELANGANA RISING 2047


# T-SAT టైమ్స్


E-Magazine from T-SAT NETWORK


మార్చి, 2026


Vol. VIII, Issue 18

















టి-సాట్
అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్లీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్ ద్వారా...

T-SAT టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
MARCH 2026
Vol. VIII, Issue 18
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



పిచ్చుకలు, పావురాలు, మైనా వంటి సాధారణ పక్షులు పర్యావరణ మార్పులకు ముందస్తు హెచ్చరిక సంకేతాలు. అందులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 60 రకాల పిచ్చుక జాతులు జీవావరణ వ్యవస్థలో కీలక పాత్రను పోషిస్తున్నాయి. చీడపీడలనుంచి కాపాడుతూ మొక్కల పెరుగుదలకు సహాయపడే విత్తనాలను వ్యాప్తి చేస్తాయి. మారుతున్న మానవ జీవనశైలి, నగరీకరణ, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెట్ల నరికివేత, సెల్ టవర్ల నిర్మాణాలు వీటికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. అంతేకాదు, వాయు, శబ్ద కాలుష్యాలు, రసాయన పురుగుమందుల వాడకం కూడా పక్షుల మనుగడను ప్రభావితం చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (IUCN) పిచ్చుకను అంతరించిపోతున్న జాతిగా (రెడ్ లిస్ట్) పేర్కొంది. కొన్ని పట్టణ ప్రాంతాల్లో 99 శాతం వరకు వీటి సంఖ్య తగ్గిపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో 2010లో నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రారంభించిన పిచ్చుకల దినోత్సవాన్ని ప్రపంచమంతటా ప్రతీ సంవత్సరం మార్చి 20న జరుపుకుంటున్నాం. 2026 థీమ్ "ప్రకృతి యొక్క చిన్న దూతలు", పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో పిచ్చుకలు పోషించే పాత్రను గుర్తు చేస్తుంది. వీటిని రక్షించడానికి, పట్టణ జీవనానికి, ప్రకృతికి మధ్య సామరస్యాన్ని పునరుద్ధరించడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- ఉపాధి కల్పనే ధ్యేయంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి కోర్సులు: ప్రొ. బాలకిష్టారెడ్డి
- అపరిచితులను విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలి: డీఎస్పీ సీతా రెడ్డి
- సివిల్ సర్వీసెస్ 2025లో ర్యాంకులు సాధించిన వారితో టి-సాట్ ముఖాముఖి
- తెలంగాణ ఎప్‌సెట్-2026 పరీక్షలపై టి-సాట్ కార్యక్రమాలు
- టీజీ ఎడ్‌సెట్-2026 పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు
- ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ "ఐసెట్" శిక్షణా పాఠాలు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు
- తెలంగాణా లా అండ్ పీజీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్: శిక్షణ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ఉద్యోగాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: ఎముకల మౌనశత్రువు... ఆస్టియోపోరోసిస్
- రైతుమిత్ర: వరి విత్తనోత్పత్తిలో మెళకువలపై అవగాహన
- టి-సాట్ నెట్వర్క్ వచ్చే వారం కార్యక్రమాల సమాచారం


### ఉపాధి కల్పనే ధ్యేయంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి కోర్సులు: ప్రొ. బాలకిష్టారెడ్డి



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విజన్ లో భాగమైన 2047 లక్ష్యాన్ని పూర్తి చేసే ప్రయత్నంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా కొత్త కోర్సులను రూపొందించామని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. "యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమెర్జింగ్ ఏరియాస్" అనే అంశంపై మంగళవారం టి-సాట్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ యుజి, పిజి విద్యార్థుల కోసం సుమారు 39 కోర్సులకు రూపకల్పన చేశామన్నారు. 2030 నాటికి ఏర్పడే సుమారు 20 లక్షల ఉద్యోగాలను సాధించేందుకు తెలంగాణ యువతను సిద్ధం చేసే దిశగా తాము కృషి చేస్తున్నామన్నారు. వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్ కోర్సులలో విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించే ప్రయత్నంలో యూనివర్సిటీలకు, ఆయా కళాశాలకు సలహాలు-సూచనలు అందిస్తున్నామన్నారు. మండలి మరో వైస్ ఛైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు కోర్సు పూర్తి చేయడంతో పాటు నైపుణ్యం తప్పని సరిగా ఉండాలన్నారు. కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ యూనివర్సిటీ లేదా కళాశాల తాము నిర్వహించే కోర్సులకు సంబంధించి ఖచ్చితంగా ల్యాబ్స్ నిర్వహించాలని సూచించారు.

## TG EAPCET

తెలంగాణాలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోర్సులను అభ్యసించాలనుకునే అభ్యర్థుల కోసం కామన్ ఎంట్రన్స్ టెస్ట్

Continued on page 03

## TG ICET

తెలంగాణాలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఐసెట్-2026 షెడ్యూల్ ప్రకారం మే 13, 14 తేదీల్లో రెండు

Continued on page 06

## GENREAL STUDIES

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ నోటిఫికేషన్లు ఇస్తూండటం

Continued on page 07

## AROGYAMITHRA

ఎముకల నిర్మాణంలో తేడాలను అనుసరించి ఆస్టియోపోరోసిస్ అనగా బోలు ఎముకల వ్యాధి వస్తుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్

Continued on page 11

## RAITHUMITHRA

తెలంగాణలో గత సంవత్సరం వానాకాలం, యాసంగిలో వరి సాగు దాదాపు 90 లక్షల నుండి కోటి ఎకరాలలో సాగు చేస్తున్నారని

Continued on page 12

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## అపరిచితులను విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలి: డీఎస్పీ సీతా రెడ్డి




పాఠశాలలకు, పార్కులకు, పాఠశాలలకు వెళ్ళేటప్పుడు ఎదురుపడే అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని వుమెన్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ సీతా రెడ్డి అన్నారు. “అపరిచితులతో ఎంత జాగ్రత్తగా ఉండాలి, ఆత్మవిశ్వాసాన్ని ఏవిధంగా పెంపొందించుకోవాలి” అనే అంశంపై టి-సాట్ వేదికగా సమగ్రశిక్ష, మహిళా భద్రతా విభాగం సంయుంక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సీతా రెడ్డి మాట్లాడుతూ అపరిచితులు ఇచ్చే బహుమతులకు, ఇతర ఆకర్షణలకు లొంగొద్దని, వారి ప్రవర్తనా తీరుతెన్నులను గమనిస్తూ మెలగాలని అన్నారు. సైకాలజిస్ట్ అండ్ ఎడ్యుకేషనలిస్ట్ బిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అభద్రతాభావం, ఆత్మవిశ్వాసం అనేవి చాలా ప్రధానమైన అంశాలని అన్నారు. అపరిచితులు ఎదురుపడినప్పుడు, వారి ప్రవర్తనలో అభద్రతకు లోనైతే అప్రమత్తత చాలా ముఖ్యమని, ఎలాంటి సంఘటనలనైనా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని, ఆత్మన్యూనతా భావాన్ని దరిచేరనీయరాదని పేర్కొన్నారు. సైట్ ఫ్యాకల్టీ ఎమ్. కల్పన కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## చరిత్రలో ఈ రోజు మార్చి 16

- అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి - 1901
- జాతీయ టీకాల దినోత్సవం
- రాజ్‌శేఖర్ బసు (బెంగాలీ రచయిత) పుట్టినరోజు – 1880
- రేడియో వ్యాఖ్యాత మరియు సాహిత్య రచయిత ఉషశ్రీ పుట్టినరోజు - 1928

## సివిల్ సర్వీసెస్ 2025 లో ర్యాంకులు సాధించిన వారితో టి-సాట్ ముఖాముఖి





తల్లిదండ్రులిద్దరూ చదువుకోకపోయినా పిల్లలందరికి చదువు చెప్పించిన ఒక వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు 2025లో సివిల్స్ సాధించడం మామూలు విషయం కాదు. వారే 541 ర్యాంకు సాధించిన విక్రమ్ సింహా రెడ్డి, 682 ర్యాంకు సాధించిన విజయ్ సింహా రెడ్డి. టి-సాట్ జరిపిన ముఖాముఖి కార్యక్రమంలో వారిరువురూ మాట్లాడుతూ 2020 నుంచి సివిల్ పరీక్షలు రాస్తున్నామని, తమకు అన్ని విషయాలలో తల్లి, సోదరి దన్నుగా నిలిచారని పేర్కొన్నారు. విజయ్ సింహా రెడ్డి మాట్లాడుతూ తాను ఐటి కంపెనీలో, ఎంపిడిఓ గా పనిచేసినా సంతృప్తి అనిపించలేదని, ప్రజాసేవ చేయడం ద్వారా అది నెరవేరుతుందనే ఉద్దేశ్యంతో సివిల్స్ రాసానని అన్నారు. విక్రమ్ సింహా రెడ్డి మాట్లాడుతూ మంచి ర్యాంకు సాధించేననే సంతోషం తనకు పెద్ద ఉపశమనం కలిగించిందని అన్నారు. అలాగే తాను చేసే ఐటి ఉద్యోగం మన సమాజానికి ఏవిధంగాను సహాయపడదని భావించి సివిల్స్ వైపు రావటం జరిగిందని అన్నారు.

“ఏదైనా సరే, అది ఆచరణీయమా? కాదా? అనే ప్రశ్నకు సమాధానమే జ్ఞానం” – అంబర్టో ఎకో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## తెలంగాణ ఎప్‌సెట్-2026 పరీక్షలపై టి-సాట్ కార్యక్రమాలు





తెలంగాణాలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోర్సులను అభ్యసించాలనుకునే అభ్యర్థుల కోసం కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎప్‌సెట్-2026 నిర్వహిస్తున్నారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ, హైదరాబాద్ వారు నిర్వహిస్తున్న ఎప్‌సెట్ పరీక్ష సిలబస్ అనుసరించి టి-సాట్ సబ్జెక్టులన్నింటిలో అవగాహన తరగతులను ప్రసారం చేస్తోంది. నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించి ప్రసారం చేస్తున్న గతవారం తరగతులను పరిశీలిద్దాం. మ్యాథ్స్ 2B లో ఎలిప్సి, హైపర్ బోలా, డిఫైన్ ఇంటగ్రల్స్ పాఠాలు, బోటనీ సబ్జెక్టులో మియోసిస్, ద లివింగ్ వర్ల్డ్, రూట్, స్టెమ్, లీఫ్, ఇన్ఫ్లోరిజెన్స్ పాఠాలను నిపుణులు బోధించారు. అలాగే మ్యాథ్స్ 1B లో లోకస్ అండ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ యాక్సెస్, స్ట్రైట్ లైన్స్ పాఠ్యాంశాలను, కెమిస్ట్రీలో ఎలక్ట్రో కెమిస్ట్రీ, కెమికల్ కైనటిక్స్ పాఠ్యాంశాలను పరీక్షలలో వచ్చే ప్రశ్నావళిని అనుసరించి నిపుణులు సమగ్రంగా వివరించారు.

| EAPCET |
|---|
| EAPCET \| Maths - 2B : Ellipse (Part-3) \| T-SAT |
| EAPCET \| Botany \| Meosis \| T-SAT |
| EAPCET \| Maths - 1B: Locus & Transformation of Axes (Part-4) \| T-SAT |
| EAPCET \| Chemistry - Solutions (Part-2) \| T-SAT |
| EAPCET \| Maths - 2B : Hyperbola (Part-1) \| T-SAT |
| EAPCET \| Botany \| The Living World \| T-SAT |
| EAPCET \| Maths - 2B : Hyperbola (Part-2) \| T-SAT |
| EAPCET \| Botany \| The Living World (Part-2) \| T-SAT |
| EAPCET \| Maths - 1B: Locus & Transformation of Axes (Part-6) \| T-SAT |
| EAPCET \| Chemistry - Electro Chemistry (Part-1) \| T-SAT |
| EAPCET \| Maths - 2B : Hyperbola (Part-3) \| T-SAT |
| EAPCET \| Botany - Root, Stem & Leaf (Part-1) \| T-SAT |
| EAPCET \| Maths - 1B: Geometry - Straight Lines (Part-1) \| T-SAT |
| EAPCET \| Chemistry - Electro Chemistry (Part-2) \| T-SAT |
| EAPCET \| Maths - 2B : Definite Integrals (Part-1) \| T-SAT |
| EAPCET \| Botany - Leaf (Part-2) \| T-SAT |
| EAPCET \| Maths - 1B: Geometry - Straight Lines (Part-2) \| T-SAT |
| EAPCET \| Chemistry - Electro Chemistry (Part-3) \| T-SAT |
| EAPCET \| Maths - 2B : Definite Integrals (Part-2) \| T-SAT |
| EAPCET \| Botany - Inflorescence (Part-3) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## టీజీ ఎడ్‌సెట్-2026 పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు




వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న టీజీ ఎడ్‌సెట్-2026 పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని అవగాహన కార్యక్రమాలను టి-సాట్ ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. అవగాహన తరగతులలో భాగంగా నిపుణ ఛానల్ లో మ్యాథ్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులు ప్రసారం అయినాయి. అందులో మ్యాథ్స్ సబ్జెక్టులో ఆల్జీబ్రా నాలుగు భాగాలు, పెర్ముటేషన్ అండ్ కాంబినేషన్స్, ట్రయాంగిల్స్ అండ్ స్క్వేర్స్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు. విద్య ఛానల్ లో జనరల్ ఇంగ్లీష్ సబ్జెక్టులో స్పాటింగ్ ఎర్రర్స్ అండ్ కరెక్షన్స్, టెన్సెస్ అండ్ దైర్ యూసేజ్, ఆర్టికల్స్, యాక్టివ్ వాయిస్ అండ్ పాసివ్ వాయిస్, డైరెక్ట్ అండ్ ఇండైరెక్ట్ స్పీచ్ పాఠాలపై, హిస్టరీలో పారశీక, గ్రీకు దండయాత్రలు, గుప్త యుగం, హర్షవర్ధనుడు, చాళుక్యులు, రాష్ట్రకూటులు, డిల్లీ సుల్తానులు మొదలైన పాఠాలను నిపుణులు బోధించారు.

# Ed.CET

| |
|---|
| TG Ed.CET \| Mathematics - Profit & Loss(లాభాలు - నష్టాలు) (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| General English - Basic Grammar Tenses Noun Pronoun \| T-SAT |
| TG Ed.CET \| History - Andhra Shathavahana's \|\| T-SAT |
| TG Ed.CET \| Mathematics : Arthematics - Algebra (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Biological Science - శ్వాసక్రియ (పంటలు - వ్యాధులు) \| T-SAT |
| TG Ed.CET \| Biological Science - శ్వాసక్రియ (ఫలాలు & కిరణజన్య సంయోగక్రియ ) \| T-SAT |
| TG Ed.CET \| General English - Spotting Errors & Corrections \| T-SAT |
| TG Ed.CET \| History - Parashika, Greek Dandayatralu \| T-SAT |
| TG Ed.CET \| Mathematics : Arthematics - Algebra (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Biological Science - పర్యావరణం - వనరులు \| T-SAT |
| TG Ed.CET \| General English - Tenses and their usage \| T-SAT |
| TG Ed.CET \| History - గుప్తయుగం \| T-SAT |
| TG Ed.CET \| Mathematics : Arthematics - Algebra (Part-3) \| T-SAT |
| TG Ed.CET \| Biological Science : వన్యప్రాణులు - పెంపుడుజంతువులు \| T-SAT |
| TG Ed.CET \| General English - Articles (Part-1) \| T-SAT |

“నమ్మకాన్ని మార్చవచ్చు, ఉత్త జ్ఞానం మాత్రం ప్రమాదకరమైనది” — ఫ్రాంక్ హెర్బర్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

- TG Ed.CET | History - ఇక్ష్వాకులు, సంఘము యుగం | T-SAT
- TG Ed.CET | Mathematics : Arthematics - Algebra (Part-4) | T-SAT
- TG Ed.CET | Biological Science : రవాణా వ్యవస్థలు - విసర్జక వ్యవస్థలు | T-SAT
- TG Ed.CET | General English - Articles (Part-2) | T-SAT
- TG Ed.CET | History - హర్షవర్ధనుడు - చాళుక్యులు - ప్రాచీన పల్లవులు | T-SAT
- TG Ed.CET | Mathematics : Permutations & Combinations | T-SAT
- TG Ed.CET | Biological Science : జీర్ణ వ్యవస్థ - శ్వాస వ్యవస్థ | T-SAT
- TG Ed.CET | General English - Active Voice and Passive Voice (Part-1) | T-SAT
- TG Ed.CET | History - మహా పల్లవులు, చోళులు | T-SAT
- TG Ed.CET | Mathematics : Reasoning - Counting the Number of Triangles & Squares (Part-1) | T-SAT
- TG Ed.CET | Biological Science : నాడీవ్యవస్థ - రసాయనిక సమన్వయం | T-SAT
- TG Ed.CET | General English - Active Voice and Passive Voice (Part-2) | T-SAT
- TG Ed.CET | History - రాష్ట్రకూటులు - రాజపుత్రులు | T-SAT


## చరిత్రలో ఈ రోజు మార్చి 17

- మొదటి రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం IRS-1A బైకనూర్ నుండి విజయవంతంగా ప్రయోగించబడింది – 1988
- పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు జననం – 1896
- ఇండియన్ -అమెరికన్ వ్యోమగామి మరియు వ్యోమనౌక యంత్ర నిపుణురాలు కల్పనా చావ్లా జననం – 1962
- బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ పుట్టినరోజు – 1990
- తెలుగు కవి రాయప్రోలు సుబ్బారావు జననం – 1892
- వెస్టిండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు రోజర్ హార్పర్ పుట్టినరోజు - 1963

““జ్యోతిని వెలిగించండి అజ్ఞానాన్ని తొలగించండి” - ఉర్సుల కె. లే గుయిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ "ఐసెట్" శిక్షణా పాఠాలు




తెలంగాణాలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఐసెట్-2026 షెడ్యూల్ ప్రకారం మే 13, 14 తేదీల్లో రెండు సెషన్లలో ఆన్లైన్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను మూడు విభాగాలలో 200 మార్కులకు గాను నిర్వహిస్తారు. సెక్షన్-ఎ లో 75 ప్రశ్నలు, సెక్షన్-బి లో 70 ప్రశ్నలు, సెక్షన్-సి లో 55 ప్రశ్నలు చొప్పున మొత్తం 200 మార్కులకు పరీక్ష ఉంటుంది. అనలిటికల్ ఎబిలిటీ, డేటా సఫిషియన్సీ, ప్రాబ్లమ్ సాల్వింగ్, కమ్యూనికేషన్ ఎబిలిటీ, వొకాబ్యులరీ, ఫంక్షనల్ గ్రామర్, బిజినెస్ అండ్ కంప్యూటర్ టెర్మినాలజీ, రీడింగ్ కాంప్రహెన్షన్, మ్యాథమెటికల్ ఎబిలిటీ, అర్థమెటిక్ ఎబిలిటీ, ఆల్జీబ్రికల్ అండ్ జామెట్రికల్ ఎబిలిటీ, ఇంకా స్టాటిస్టికల్ ఎబిలిటీలపై ప్రశ్నలు సంధిస్తారు. టి-సాట్ సబ్జెక్టులన్నింటిపై అభ్యర్థులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను రూపొందించింది. గతవారం కార్యక్రమాలలో సెక్షన్-ఏ లో అనలిటికల్ ఎబిలిటీ, సెక్షన్-సి లో కమ్యూనికేషన్ ఎబిలిటీ పాఠ్యాంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.


| ICET |
| --- |
| ICET \| Analytical Ability (Section - A) : Reasoning(Verbal Reasoning) - Puzzle Test \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C): General English -Introduction & Parts of Speech - Verbs |
| ICET \| Analytical Ability (Section-A) : Reasoning(Verbal Reasoning) - Missing Character \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C): General English - Introduction & Parts of Speech – Adverbs |
| ICET \| Analytical Ability (Section-A) : Reasoning(Non-Verbal) - Series Test (శ్రేణిపరీక్ష) \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C): General English - Parts of Speech – Adjectives \| T-SAT |
| ICET \| Analytical Ability (Section-A) : Reasoning(Verbal Reasoning) - Analogy \| T-SAT |
| ICET \|Communication Ability (Section-C): English - Introduction & Parts of Speech – Prepositions P-1 |
| ICET \| Analytical Ability (Section-A) : Reasoning (Non-Verbal) - Classification \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C): General English - Parts of Speech – Prepositions (Part-2) |
| ICET \| Analytical Ability (Section-A) : Reasoning (Non-Verbal) - Completion Of Figure \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C): General English - Parts of Speech – Conjunction \| T-SAT |
| ICET \| Analytical Ability (Section-A) : Reasoning (Non-Verbal) - Embedded Figure \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C): General English - Parts of Speech – Interjection \| T-SAT |

"వాస్తవానికి శాస్త్రం నుండి జ్ఞానం మరియు అభిప్రాయం నుండి అజ్ఞానం పుడతాయి" — హిప్పోక్రేట్స్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు




నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ నోటిఫికేషన్లు ఇస్తూండటం పరిపాటి. ఆ దిశగా జరుగుతున్న అనేక రకాలైన ఉద్యోగాల కోసం ఔత్సాహిక నిరుద్యోగులు నోటిఫికేషన్లు విడుదలైన నాటినుంచి చదవటం ప్రారంభిస్తారు. అలాగే పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, వీడియో పాఠాల కోసం లైబ్రరీలను, ఛానల్స్ ను వెతుకుతుంటారు. ఈ నేపథ్యంలో ఒకేచోట అన్నింటికి పరిష్కారం లభించేలా జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన ప్రతీరోజు నిపుణ, విద్య ఛానళ్ళలో అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్నది. ఈ వారం ప్యూర్ మ్యాథ్స్, తెలంగాణ ఉద్యమం, ఇండియన్ జాగ్రఫీ మరియు నాన్ వెర్బల్ రీజనింగ్ పాఠ్యాంశాలపై నిపుణులు అవగాహన చేసిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

- Pure Maths - Decimal Fractions | General Studies for All Competitive Exams | T-SAT
- Telangana Movement - Girglani Committee | General Studies for All Competitive Exams | T-SAT
- Indian Geography - Minerals (ఖనిజాలు) (Part-1) || General Studies for All Competitive Exams || T-SAT
- Reasoning (Non Verbal) - Cube And Cuboid (Part-2) | General Studies for All Competitive Exams | TSAT
- Indian Geography - Minerals (ఖనిజాలు) (Part-2) || General Studies for All Competitive Exams || T-SAT
- Reasoning (Non Verbal) - Cube And Cuboid (Part-1) | General Studies for All Competitive Exams | TSAT
- Pure Maths - Simplification | General Studies for All Competitive Exams | T-SAT
- Telangana Movement - Naxalite Movement (నక్సలైట్ ఉద్యమం) | General Studies for All CE
- Pure Maths - L.C.M - H.C.F (Part-1) | General Studies for All Competitive Exams | T-SAT
- Telangana Movement - Uttara Telanganalo Bhuswamya Vyatireka Poratalu | General Studies for All CE
- Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-2) | General Studies for All Competitive Exams | T-SAT
- Reasoning (Non-Verbal) - Counting Number of Figures (Part-2) | General Studies for All CE | T-SAT
- Pure Maths - L.C.M - H.C.F (Part-2) | General Studies for All Competitive Exams | T-SAT
- Telangana Movement - వివక్షతలకు వ్యతిరేకంగా మేధో స్పందనలు, ఇతరులు | General Studies for All CE
- Pure Maths - L.C.M - H.C.F (Part-3) | General Studies for All Competitive Exams | T-SAT

"జ్ఞానం యొక్క పురోగతి మరియు విస్తరణ.... స్వేచ్ఛను, రక్షణను కల్పిస్తుంది" – జేమ్స్ మాడిసన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET


Continuation...

| |
|---|
| Telangana Movement - భువనగిరి సభ , సూర్యాపేట సభ, వరంగల్ డిక్లరేషన్ \| General Studies for All CE |
| Indian Geography- India-Transport (భారత దేశం-రవాణా సౌకర్యాలు) (Part-1) \| General Studies for All CE |
| Reasoning (Non-Verbal) - Dot Location \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - L.C.M - H.C.F (Part-4) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography- India-Transport (భారత దేశం-రవాణా సౌకర్యాలు) (Part-2) \| General Studies for All CE |
| Telangana Movement - Telangana Rashtra Samithi Erpatu \| General Studies for All CE \| T-SAT |
| Reasoning (Non-Verbal) - Mirror & Water Image \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Progression (Part-1) (శ్రేఢులు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - 2004 Ennikala Pottulu - Parinamalu \| General Studies for All Competitive Exams |
| Indian Geography - India - Electricity (భారత దేశం - విద్యుత్ శక్తి) (Part-1) \| GS for All CE \| T-SAT |
| Logical Reasoning - Syllogism (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు మార్చి 18

- భారత ఆయుధ కర్మాగారాల దినోత్సవం
- పండిట్ కుంజి లాల్ దుబే జయంతి (విద్యావేత్త, రాజకీయవేత్త, న్యాయవాది) – 1896
- ఇంద్రజిత్ గుప్తా జన్మదినం (మాజీ సిపిఐ లీడర్) – 1919
- ప్రముఖ చలన చిత్ర నటుడు శశి కపూర్ జననం - 1938

## తెలంగాణా లా అండ్ పీజీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్: శిక్షణ




తెలంగాణ రాష్ట్రంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడు, ఐదేళ్ళ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్, తెలంగాణా పీజీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నోటిఫికేషన్ ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో అర్హత సాధించిన విద్యార్థులకు ఎల్ఎల్బీతో పాటు రెండేళ్ళ ఎల్ఎల్ఎమ్ కోర్సుల్లో ప్రవేశం లభిస్తుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహణలో జరుగుతున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ అవగాహన కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న సంగతి కూడా తెలిసిందే. గతవారం ప్రసారమైన కార్యక్రమాలలో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ లో రోబోటిక్స్ రెండు, మూడు భాగాలు, డిఫెన్స్ సెక్టార్ ఐదు భాగాలు, ఎనర్జీ రిసోర్సెస్ పాఠాలు నిపుణులు బోధించారు. మెంటల్ ఎబిలిటీలో భాగంగా అర్థమేటిక్ లో గేమ్స్ – రేసెస్, అనాలజీ, అల్ఫాబెట్ నంబర్ టెస్ట్, కోడింగ్ అండ్ డీకోడింగ్, సిరీస్ టెస్ట్ పాఠాలను నిపుణులు సమగ్రంగా బోధించారు.

"విశ్వాసానికి చోటు కల్పించడానికి నేను జ్ఞానాన్ని తిరస్కరించాల్సి వచ్చింది" - ఇమ్మాన్యుయేల్ కాంత్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# LAWCET

| |
|---|
| TG LAWCET \| GK - Science & Technology (Part-A) - Robotics (Part-1) \| T-SAT |
| TG LAWCET \| Mental Ability (Part-A): Arithmetic - Boats And Streams \| T-SAT |
| TG LAWCET \| GK - Science & Technology (Part-A) - Robotics (Part-2) \| T-SAT |
| TG LAWCET \| Mental Ability (Part-A) : Arithmetic - Games - Races \| T-SAT |
| TG LAWCET \| GK - Science & Technology (Part-A) - Robotics (Part-3) \| T-SAT |
| TG LAWCET \| Mental Ability (Part-A) : Analogy Test (పోలిక పరీక్ష) \| T-SAT |
| TG LAWCET \| GK - Science & Technology (Part-A) - Defence Sector (Part-1) \| T-SAT |
| TG LAWCET \| Mental Ability (Part-A) : Arithmetic - Alphabet Number Test \| T-SAT |
| TG LAWCET \| GK - Science & Technology (Part-A) - Defence Sector (Part-2) \| T-SAT |
| TG LAWCET \| Mental Ability (Part-A) : Arithmetic - Coding & Decoding (Part-1) \| T-SAT |
| TG LAWCET \| GK - Science & Technology (Part-A) - Defence Sector (Part-3) \| T-SAT |
| TG LAWCET \| Mental Ability (Part-A) : Arithmetic - Coding & Decoding (Part-2) \| T-SAT |
| TG LAWCET \| GK - Science & Technology (Part-A) - Defence Sector (Part-4) \| T-SAT |
| TG LAWCET \| Mental Ability (Part-A) : Arithmetic - కోడింగ్ - అసమానతలు \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు మార్చి 19

- సిడ్నీ హార్బర్ వంతెన తెరవబడింది – 1932
- కషూబియన్ ఐక్యత దినం (పోలాండ్)
- ఫాదర్స్ డే (స్పెయిన్, పోర్చుగల్, బెల్జియం, ఇటలీ, హోండురాస్ మరియు బొలీవియా)
- తెలుగు సినిమా నటుడు మోహన్ బాబు పుట్టినరోజు – 1952
- ఫ్రెంచ్ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత ఫ్రెడ్రిక్ జోలియట్ జననం – 1900
- భారత దేశ సినిమా నటి తనూశ్రీ దత్తా పుట్టినరోజు – 1984
- అమెరికన్ నటుడు, నిర్మాత, సంగీతకారుడు బ్రూస్ విల్లీస్ పుట్టినరోజు - 1955

"నమ్మకాన్ని మార్చవచ్చు, ఉత్త జ్ఞానం మాత్రం ప్రమాదకరమైనది" – ఫ్రాంక్ హెర్బర్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# నిరుద్యోగ యువత కోసం టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారం

## ఉద్యోగాలు :

- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ - కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ లో మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ ఆఫీసర్ తదితర పోస్టులు
- రాజస్థాన్ - న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ట్రేడ్ అప్రెంటిస్ పోస్టులు
- కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్, డిప్లొమా అప్రెంటిస్ పోస్టులు
- ఎయిర్ పోర్ట్స్ అథారిటీ-నార్తర్న్ రీజియన్ లో అప్రెంటిస్ పోస్టులు
- న్యూఢిల్లీ – గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులు
- బెంగళూరు కాంప్లెక్స్ – భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, డిప్యూటీ ఇంజినీర్ పోస్టులు
- ముంబై పోర్ట్ అథారిటీలో అసిస్టెంట్ డైరెక్టర్, క్యాటరింగ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తదితర పోస్టులు
- సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో జనరల్ మేనేజర్, మేనేజర్, సీనియర్ ఇంజినీర్ తదితర పోస్టులు
- రైల్వే జోన్లలో అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులు
- ఐడీబీఐ బ్యాంక్ లో జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియొరాలజీలో రిసెర్చ్ ఫెలో పోస్టులు
- సౌత్ సెంట్రల్ రైల్వేలో అప్రెంటిస్ పోస్టులు
- నల్గొండ – ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫ్యాకల్టీ పోస్టులు

## ప్రవేశాలు:

- తెలంగాణ రాష్ట్రంలోని కస్తుర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలు
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో బీఎస్, బీఎస్-ఎంఎస్, బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలు
- రూర్కీ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్, ఆర్కిటెక్చర్ కోర్సుల్లో ప్రవేశాలు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఆరోగ్యమిత్ర: ఎముకల మౌనశత్రువు... ఆస్టియోపోరోసిస్




ఎముకల నిర్మాణంలో తేడాలను అనుసరించి ఆస్టియోపోరోసిస్ అనగా బోలు ఎముకల వ్యాధి వస్తుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ డాక్టర్ శ్రీనివాస్ తాటి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో ఎముకల మౌనశత్రువు... ఆస్టియోపోరోసిస్ అనే అంశంపై డాక్టర్ మాట్లాడుతూ ఎముకలను నిర్మాణం చేసే షెల్స్, రీసోర్బ్ చేసే షెల్స్ మధ్య సమతుల్యం లోపించినప్పుడు ఎముకల వ్యాధి వస్తుందని అన్నారు. వయసు, శరీర బరువు, హార్మోన్ల మార్పులు, ఆహారం, జీవనశైలి కూడా ఎముకపై ప్రభావం చూపిస్తాయని అన్నారు. ముఖ్యంగా యుక్త వయసు వారిలో శారీరక శ్రమ లేకపోవడం, సరైన ఆహారం, ఆల్కాహాల్ అండ్ ధూమపానం వలన ఎముక సమస్యలు వస్తాయని అన్నారు. విటమిన్ డి, కాల్షియం వంటి మందులతో చికిత్స చేయవచ్చని వివరించారు. మహిళలు ప్రెగ్నెన్సీ, బ్రెస్ట్ ఫీడింగ్ సమయంలో విటమిన్ మరియు మినరల్ సప్లిమెంట్స్ ను తీసుకోవాలని, తగినంత వ్యాయామం చేయాలని సూచించారు.

## చరిత్రలో ఈ రోజు మార్చి 20

- ప్రపంచ పిచ్చుకల దినోత్సవం
- అంతర్జాతీయ సంతోష దినం
- అంతర్జాతీయ జ్యోతిషశాస్త్ర దినోత్సవం
- ఫ్రెంచ్ భాషా దినోత్సవం
- నేపాల్ మాజీ ప్రధానమంత్రి గిరిజాప్రసాద్ కొయిరాలా మరణం – 2010
- ఇరాక్ ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడంపై అమెరికా యుద్ధం ప్రకటించింది – 2003
- తెలుగు సినీ నటుడు శోభన్ బాబు మరణం – 2008
- ఢిల్లీ సుల్తాను ముహమ్మద్ బిన్ తుగ్లక్ మరణం – 1351
- భారతదేశపు మాజీ క్రికెట్ క్రీడాకారుడు మదన్‌లాల్ పుట్టినరోజు – 1951
- భారత గాయకురాలు అల్కా యాగ్నిక్ పుట్టినరోజు - 1966

"వాస్తవానికి శాస్త్రం నుండి జ్ఞానం మరియు అభిప్రాయం నుండి అజ్ఞానం పుడతాయి" – హిప్పోక్రేట్స్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు మార్చి 21

- ప్రపంచ తోలుబొమ్మల దినోత్సవం
- అంతర్జాతీయ రంగు దినోత్సవం
- ప్రపంచ అటవీ దినోత్సవం
- జాతి వివక్ష నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవం
- ప్రపంచ కవితా దినోత్సవం
- మెలోడీ క్వీన్ లతా మంగేష్కర్, భారత్ రత్నతో సత్కరించారు – 2001
- మొదటి పబ్లిక్ లైబ్రరీని కలకత్తాలో 13 ఎస్ప్లనేడ్ రో వద్ద జెహెచ్ స్టాక్ ఎల్లెర్ ప్రారంభించారు – 1836
- వరల్డ్ డౌన్ సిండ్రోమ్ డే
- ఎంఎన్ రాయ్ జయంతి - 1887

## రైతుమిత్ర: వరి విత్తనోత్పత్తిలో మెళకువలపై అవగాహన




తెలంగాణలో గత సంవత్సరం వానాకాలం, యాసంగిలో వరి సాగు దాదాపు 90 లక్షల నుండి కోటి ఎకరాలలో సాగు చేస్తున్నారని దానికి గల కారణాలను, ప్రత్యేకతలను గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. బి. శ్రీనివాస్ తెలియజేసారు. ఈ వారం టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో వరి విత్తనోత్పత్తిలో మెళకువలు అనే అంశంపై మాట్లాడుతూ విత్తన శుద్ధి చేసే పద్ధతులు, విత్తనాల ఎంపిక గురించి తెలిపారు. అలాగే వరి పొలంలో కేళీలు లేదా బెరుకులు నిర్మూలన, నారుమడి తయారీ, ప్రధాన పొలం తయారీ, చీడపీడలు, కలుపు నివారణ చర్యలు, సరైన నీటి యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తలపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. పంట సాగుకు నాణ్యమైన రసాయన ఎరువులను వినియోగించడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చునని తెలిపారు.

## చరిత్రలో ఈ రోజు మార్చి 22

- ప్రపంచ జల దినోత్సవం
- టీవీ సుందరం అయ్యంగార్ జయంతి (పారిశ్రామికవేత్త) – 1877
- భారతదేశ కమ్యూనికేషన్ శాటిలైట్ ఇన్సాట్ -3 బి విజయవంతంగా ప్రయోగించబడింది – 2000
- బీహార్ పునాది రోజు
- అన్నమ్మ మాథ్యూ జయంతి (వనిత వ్యవస్థాపక చీఫ్ ఎడిటర్ - మలయాళం) – 1922
- అరబ్ లీగ్ ఏర్పడింది – 1945

"విశ్వాసానికి చోటు కల్పించడానికి నేను జ్ఞానాన్ని తిరస్కరించాల్సి వచ్చింది" - ఇమ్మాన్యుయేల్ కాంత్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

| ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో | ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో |
|---|---|

ప్రత్యక్ష కార్యక్రమాలు

మార్చ్ 23rd

Rythumithra

06:00PM – 07:00PM

మార్చ్ 29th

Spoorthy

11:00AM – 12:00PM

మార్చ్ 26th

MANO MITHRA

04:00PM – 05:00PM



"ఏమీ తెలియని కొంతమంది వ్యక్తులు అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతుంటారు" - మార్క్ ట్వైన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| మార్చ్ 27th Aarogya Mithra 04:00PM – 05:00PM | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు TG ICET 2026 |
| మార్చ్ 24th Horticulture 04:00PM – 05:00PM | 05:00AM – 05:30AM 05:30AM – 06:00AM |
| మార్చ్ 25th Saagu Chattalu 04:00PM – 05:00PM | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు TG LAWCET 2026 |
| మార్చ్ 28th Vyavasayam 06:00PM – 07:00PM | 06:00AM – 06:30AM 06:30AM – 07:00AM |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు VYAVASAYAM SPECIAL | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు TG EAPCET 2026 |
| 05:00AM – 06:00AM | 07:00AM – 08:00AM 08:00AM – 09:00AM |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు TG EDCET 2026 | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు SIET |
| 06:00AM – 07:00AM 07:00AM – 08:00AM | 08:10AM - 08:40AM 08:45AM - 09:15AM |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు OSMANIA UNIVERSITY | 09:30AM - 10:00AM 10:30AM - 11:00AM |
| 08:30AM – 10:00AM | 11:00AM - 11:30AM |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు | మార్చ్ 29th AAROGYAMITHRA 11:00AM - 12:00PM |
| GS FOR ALL COMPETITIVE EXAMS | మార్చ్ 29th MANOMITHRA 12:00PM – 01:00PM |
| 12:00PM – 01:00PM 03:00PM – 04:00PM | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు DR. BROAU 12:30PM – 01:30PM |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు CURRENT AFFAIRS | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు CURRENT AFFAIRS |
| 01:30PM – 02:00PM | 03:10PM – 03:35PM |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు DR. BRAOU 02:00PM – 03:00PM | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు GS FOR ALL COMPETITIVE EXAMS |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు TG ICET 2026 | 05:00PM - 05:30PM 05:30PM - 06:00PM |
| 05:00PM – 05:30PM 05:30PM – 06:00PM | 09:00PM - 09:30PM 09:30PM - 10:00PM |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు TG LAWCET 2026 | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు OSMANIA UNIVERSITY |
| 06:00PM – 06:30PM 06:30PM – 07:00PM | 10:00PM – 11:30PM |
| మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు TG EAPCET 2026 | మార్చ్ 23rd Spoorthy 07:00PM – 08:00PM |
| 07:00PM – 08:00PM 08:00PM – 09:00PM | మార్చ్ 23 నుంచి మార్చ్ 29 వరకు TG EDCET 2026 |
| | 08:00PM – 09:00PM 09:00PM – 10:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe LIKE US ON facebook Follow us on X
https://www.youtube.com/tsatnetwork https://www.facebook.com/tsatnetwork https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET